بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِیْمِ      نَحْمَدُہٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ      وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 08.05.2015 (Telugu)

**మన మస్జిదులు పెరిగి, ప్రజలతో అనుక్షణం నిండడంతోనే మన అభివృద్ధి ముడిపడియున్నది. మీరు మస్జిదులను నింపుచున్నంత వరకు మీరు సుఖముగా యుందురు. మీరు మస్జిదులను వీడినప్పుడు అల్లాహ్ కూడ మిమ్ములను వీడును. ఈ అభివృద్ధి అల్లాహ్ అనుగ్రహముతోనే లభించును. అల్లాహ్ గృహ నివాస హక్కు చెల్లించడంతోనే అల్లాహ్ అనుగ్రహము పెరుగును.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.05.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

గత జుమాలో నేను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు సంఘటనల ప్రకారము ఖాదియాన్ ఆరంభ విషయములను ప్రస్తావించినాను. అప్పుడు ఖాదియాన్ చుట్టు ప్రాంత పరిస్థితి ఎట్లుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట విహార సమయమున ఒక్కరిద్దరు యుండేవారు. దారి కూడ వృక్షముల మధ్య నుండి వెళ్లేది. ఇరుకైన దారి యుండెడిది. ఖాదియాన్ ఏ విధముగా అభివృద్ధి చెందుచున్నది. ఈ అభివృద్ధి ఇతర నగరముల వలె లేదు. అభివృద్ధి జరుగునని అల్లాహ్ వారికి చెప్పియుండెను. ప్రధాన రహాదారుల వెంట యున్న లేదా విశాల రహదారుల సమీపములో యున్న పట్టణములు అభివృద్ధి చెందును. కాని ఖాదియాన్ ఒక మూలకు యుండెను. రహదారి కూడ లేకుండెను. అయినను అభివృద్ధి చెందు వార్త అల్లాహ్ అందించెను. అనంతరం అభివృద్ధి జరిగినది. నేటి ఖాదియాన్‌ను చూడుటకు దూర దూరము నుండి ప్రజలు వత్తురు. జమాఅత్ అధీనములో యున్న ఖాదియాన్ ప్రాంతములోని విశాల, అందమైన భవనముల వలన కొన్ని వేడుకల నిర్వహనకై ఉపయోగించుటకు ప్రభుత్వ సంస్థల ద్వారా వినతి పత్రములు వచ్చును.

ఈ అభివృద్ధి సంకేతమును మరి కొన్ని చోట్ల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు వివరముగా ప్రస్తావించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉనికి ద్వారా అల్లాహ్ తఆలా ఎంతటి గొప్ప సంకేతమును చూపెనో చూడుము. మీరు ఆ కాలమును పొందకున్నను మేము ఆ కాలమును పొందినాము. కనుక ఇంతటి సమీప కాలపు సంకేతములను తమ ఆలోచనా కనులతో చూచుట మీకు చాలా కష్టమేమి కాదు. ఇతర సంకేతములను వదిలి మస్జిద్ ముబారక్‌నే చూడగలరు. మస్జిద్ ముబారక్‌లో ఒక స్థంబము పడమర నుండి తూర్పు వరకు నిర్మితమై యుండెను. దీని ఉత్తరమున యున్న భాగమే ఆ కాలములోని మస్జిద్. ఆ కాలములో నమాజ్ సమయమున ఒక్కటి లేదా రెండు వరుసలయ్యేది. ఈ భాగములో కేవలము నమాజ్ కొరకు రెండు వరుసలే అయ్యే అవకాశముండెను. ప్రతి వరుసలో సుమారు ఐదుగురు లేదా ఏడుగురు వ్యక్తులు నిలిచే అవకాశముండెను. మస్జిద్‌లోని ఆ భాగములో ఆరాధకులు అధికమై తుది అనగా మూడవ వరుసలో ఆరాధకులు

నిలబడినప్పుడు మా ఆశ్చర్యమునకు అంతు లేకుండెను. అనగా 15వ లేదా 16వ వ్యక్తి నమాజ్‌కు వచ్చినప్పుడు చాలా ఆరాధకులైనారని మేము ఆశ్చర్యపడితిమి. ఇది ఎంత గొప్ప సఫలమని మేము పడిన ఆశ్చర్యమును ఆలోచించుము. అనంతరం అల్లాహ్ అనుగ్రహములు తోడైనప్పుడు ఏమేమి చేయునని గ్రహించుము.

మన సభ్యులలో సంభవించిన మార్పును ప్రస్తావించుచు వారిట్లనిరి. అనగా సమీప బంధువులలో తర్వాతి కాలంలో మార్పులు సంభవించినవి. మొదట వ్యతిరేకులుగా యుండి, తర్వాత జమాఅత్‌లో చేరినారు. నాకింకా గుర్తున్నది. తర్వాతి కాలములో జమాఅత్‌లో చేరిన మా పెద్దమ్మ నన్ను చూచి "కాకి పిల్లలు కాకి వలె యుండును" అనే వారు. మా తల్లి భారతీయురాలైనందున, నాకు అధిక విద్య లేనందున పంజాబీ వాక్యము నాకు అర్థమయ్యేది కాదు. ఒక సారి నేను మా తల్లితో ఈ వాక్యమునకు అర్థమేమిటో అడిగితిని. వారిట్లు చెప్పిరి. కాకి పిల్లలు కాకి వలె యుండును అని దీని అర్థము. కాకి అనగా నవూజుబిల్లాహ్ మీ తండ్రి. కాకి పిల్ల అనగా నీవు. నన్ను ఇంతగా దూషించే అదే పెద్దమ్మ వద్దకు నేను తర్వాత పోయినప్పుడు నాతో మర్యాదగా వ్యవహరించే కాలము కూడ నేను చూసినాను. నా కొరకు పరుపు పరచేవారు. గౌరవముతో కూర్చోబెట్టి మర్యాదగా శ్రద్ధ వహించేవారు. ఈ విషయములన్నిటిని చూచి అల్లాహ్ ప్రపంచమును మార్చదలచి నప్పుడు ఎట్లు మార్చగలడో మీరు అర్థము చేసుకోగలరు. ఈ సంఘటనలు విశ్వాసమును రెట్టింపు చేయును. ఇవి మనందరిని అల్లాహ్‌కు సమీపులుగా చేయవలెను. అల్లాహ్ సహాయములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వెంట యునాన్నయని మనకు తెలుపవలెను. మనము కూడ వీటితో భాగము పొందవలెను. ఖాదియాన్‌లో నివసించుచున్న అహ్మదీయులు కూడ ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. ఖాదియాన్ అభివృద్ధి చెందునని, బియాస్ నది వరకు ఇది వ్యాపించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిన విషయము మనలోని చాలా మందికి తెలుసు, ప్రస్తావించుకుందురు కూడ. (గత కొన్ని ఖుత్బాలలో నేను సంఘటనలను ప్రస్తావించినాను కూడ) తమ ఒక సత్యస్వప్నము వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము చెప్పిరి. ఖాదియాన్ బియాస్ నది వరకు వ్యాపించునను భవిష్యవాణిని వివిధ కోణములలో ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు జమాఅత్ సభ్యుల దృష్టిని వారి బాధ్యతల వైపు మళ్లించిరి. ఈ బాధ్యత ఖాదియాన్ నివాసకులది మాత్రమే కాదు. జమాఅత్ ప్రతి సభ్యుడు దీనిని దృష్టియందుంచుకోవలెను. ఒకటి దీని వలన మనకు నమాజుల వైపు సూచించిరి. నివాసము పెరుగటకు నమాజులతో ఎలాంటి సంబంధము గలదను విషయము ఆశ్చర్యము కలిగించును. ఒక విషయములోని వివిధ కోణములను ప్రస్తావించి దాని ప్రాముఖ్యతను మరింత స్పష్టము చేయుటయే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు మాటల సౌందర్యము.

జనావాసము పెరుగుచున్న కొద్ది మూడు నాలుగు లక్షల మంది నమాజు చదివే సామర్థ్యం గల మస్జిద్ ఖాదియాన్‌లో బహుశా నిర్మించవలసి యుండును. ఇది అల్లాహ్ కృప. ఇతరుల మస్జిదులు నిర్మానుష్యము అగుచుండగా మనము మస్జిదులను ఇరుకైన కొద్ది విశాలము చేయుచున్నాము. అయినను ప్రజలకు నమాజ్ చదువుటకు మస్జిదులో స్థలము లభించడం లేదు.

అనంతరం వారు తమ ఒక సంఘటనను వినిపించిరి. వారు జుమా కొరకు వెళ్ళుచుండిరి. అప్పుడు నా వయసు 15, 16 సం॥లు యుండెను. గృహము నుండి బయలు దేరగా ఒక వ్యక్తి తిరిగి వచ్చుచుండెను. నమాజ్ చదువుటకు మస్జిద్‌లో ఏ మాత్రం స్థలము లేదని అతడనెను. అతని మాట విని నేను కూడ తిరిగి వచ్చియుంటిని. నేను జుహ్ర్ నమాజ్ చదువుకొంటిని. వాస్తవానికి మస్జిద్ నిండినదా లేక, ఎక్కడో ఒక చోట

కూర్చునే, నిలబడుటకు స్థలము యున్నదా లేదా అని స్వయాన నేను చూడవలసి యుండెనని నేను ఆందోళన చెందితిని. నేను బాల్యము నుండే నమాజులను క్రమం తప్పకుండా చదివేవాడిని. దైవానుగ్రహముతో నేను ఇప్పటి వరకు ఒక్క నమాజు కూడ వదల లేదు. నీవు నమాజ్ చదివినావా లేదా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నన్ను ఎప్పుడు ప్రశ్నించేవారు కాదు. నేను నా 11వ యేట జుహ్ లేదా ఇష్రాఖ్ నమాజ్ కొరకు వజూ చేసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కోటు ధరించి చాలా రోధించుచు ఇక ముందు ఎన్నడు నమాజ్ వదలనని ప్రతిజ్ఞ చేసినాను. అల్లాహ్ కృపానుసారము ఈ ప్రతిజ్ఞ, వాగ్దానము తర్వాత నేనెన్నడు నమాజ్ వదల లేదు. ఆ రోజు అల్లాహ్ నా నిర్లక్ష్యమును దూరము చేయదలచినాడు కావచ్చును, జుమా చదవకుండానే నేను తిరిగి వచ్చినందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం నన్ను మహ్మూద్ ఇటు రా ? అనిరి. నేను దగ్గరికి వెళ్లగా నీవు జుమా చదువుటకు పోలేదా ? అని అనిరి. నేను వెళ్లినాను కాని అక్కడ మస్జిద్ నిండియున్నది, నమాజ్ చదువుటకు స్థలం లేదని తెలిసినదని అన్నాను. సమాధానమిచ్చిన తర్వాత ఇతర వ్యక్తి మాటను నేనెందుకు నమ్మినానని నేనెంతో భయపడితిని. అతడు చెప్పినది నిజమో అబద్ధమో తెలియదు. అతను నిజము చెప్పినచో ఫరవా లేదు. కాని ఈ విషయమును నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ముందు చెప్పినందుకు అతడు అబద్ధము చెప్పినచో నీవు అబద్ధమెందుకు చెప్పినావని నాతో అసంతృప్తి చెందెదరు. నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏమందురోనని నేను లోలోపల చాలా భయాందోళనకు గైరునాను. ఇంతలోనే నమాజ్ చదివి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పరామర్శించుటకు మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారొచ్చిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకి మూత్ర పిండముల నొప్పి యుండెను. అందుకే వారు జుమా నమాజు కొరకు వెళ్లలేదు. నేడు ఏమవుతుందోనని నేను అక్కడే అటు ఇటు తిరుగుచుంటిని. నేడు జుమాలో అధిక ప్రజలు వచ్చినందున మస్జిద్‌లో నమాజ్ చదువుటకు స్థలము లేకుండెనా అని వారిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అడిగిరి. ఈ విషయము వినగానే ఆ వ్యక్తి నిజము చెప్పినాడో అబద్ధము చెప్పినాడో నని నేను చాలా ఆందోళనకు చెందినాను. కాని అల్లాహ్ నా గౌరవము కాపాడెను. స్వర్గీయ మౌల్వీ అబ్దుల్ కరీమ్ గారు ఈ విషయము విని ఇట్లనిరి. హుజూర్! అల్లాహ్ పెద్ద కృప కలిగెను. మస్జిద్ ప్రజలతో పూర్తిగా నిండియుండెను. అందులో కూర్చొనుటకు ఏమాత్రం స్థలం లేకుండెను. ఆ అహ్మదీ చెప్పినది నిజమేనని నేనప్పుడు భావించితిని. మన మస్జిదులు పెరిగి, ప్రజలతో అనుక్షణం నిండడంతోనే మన అభివృద్ధి ముడిపడియున్నది. మీరు మస్జిదులను నింపుచున్నంత వరకు మీరు సుఖముగా యుందురు. మీరు మస్జిదులను వీడినప్పుడు అల్లాహ్ కూడ మిమ్ములను వీడును.

ఖాదియాన్ పెరుగుదల, అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి కేవలము, వైశాల్యము, సంఖ్యాపరంగానే కాక దీని పెరుగుదల మన గృహములు పెరుగుచున్నట్లే దైవ గృహములను నింపుచుండడంతో తెలియవలెను. ఖాదియాన్ ప్రగతి చూడదలచిన ఖాదియాన్ నివాసి, రబ్వా ప్రగతి చూడదలచిన రబ్వా నివాసి, జమాఅత్ అభివృద్ధి చూడదలచిన ఏదేని దేశములో నివసించు వ్యక్తి అయినను జమాఅత్ ప్రగతిలో భాగస్వామ్యము అగుటకు, జమాఅత్ ప్రగతిని చూచుటకు తమ గృహములతో పాటు మస్జిదులను కూడ నింపుట ఎంతో అనివార్యము. ఈ అభివృద్ధి అల్లాహ్ అనుగ్రహముతోనే లభించును. అల్లాహ్ గృహ నివాస హక్కు చెల్లించడంతోనే అల్లాహ్ అనుగ్రహము పెరుగును. నేడు మనము మస్జిదుల నిర్మాణము గురించి మాట్లాడుకున్నప్పుడు ప్రతి చోట మస్జిదులు చిన్నవగుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తఆలాతో ప్రత్యేక సంబంధము ఏర్పరచుటకు

ప్రయత్నించవలెను. అల్లాహ్ మమ్ము ఎన్నడు వీడకూడదు. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రతి భవిష్యవాణిని ఎంతో వైభవముగా పూర్తి అగుచున్నట్లు చూచుదుము గాక!

ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు ఖాదియాన్ స్థితిగతులు ఎట్లుండెనో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు అప్పటి దృశ్యమును వర్ణించిరి. ఈ గ్రామము ప్రగతి చెందుచు ముంబై లేదా కల్కత్తా పట్టణముల వలె చాలా పెద్ద నగరమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చెప్పబడెను. అనగా 9, 10 లక్షలకు వరకు జనాభా చేరును. అప్పటి అంచనా మేరకు ఉత్తరము, తూర్పు పెరుగుచు బియాస్ నది వరకు చేరును. ఖాదియాన్ నుండి 9 మైళ్ల దూరమున యున్న ఒక నది పేరు. ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు ఖాదియాన్ జనాభా రెండు వేల వరకుండెను. కొన్ని పక్కా గృహములు తప్ప మిగతావన్ని మట్టి గృహములే యుండెను. గృహముల అద్దె స్థితి ఎంత తక్కువగా యుండెననగా నెలకు నాలుగైదు రూపాయలకు అద్దె గృహము లభించేది. గృహ స్థలముల స్థితి ఎంత తక్కువ యుండెననగా 10, 12 రూపాయలలో నివాసయోగ్యమగు స్థలము లభించేది. రెండు, మూడు రూపాయల పిండి ఏక కాలంలో లభించేది కాదు. ఎందుకనగా ప్రజలు అధికముగా వ్యవసాయదారులు అయినందున పిండి బదులు గోధుమలు యుండేవి. గింజలు దంచుకొని రొట్టెలు వండుకునేవారు. గిర్నీలు యుండెను. విద్యాభ్యాసం కొరకు ఒక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యుండెను. దాని ఉపాధ్యాయుడు కొంత ప్రతిఫలము తీసుకొని తపాలా పనులు కూడ చేసేవాడు. వారానికి ఒక్క సారి తపాలా వచ్చేది. గృహములన్ని ఫసీల్ పట్టణములోనే యుండెను. ఈ భవిష్యవాణి పూర్తి అగుటకు బాహ్య లక్షణములేమి లేకుండెను. ఎందుకనగా ఖాదియాన్ రైలు పట్టాల నుండి 11 మైళ్ల దూరాన యుండెను. దాని రహదారి మట్టిదైయుండెను. రైలు యున్న దేశములలో రైలు లేదా రహదారి చుట్టు గల నగరముల జనాభా పెరుగును. కూలీల ఆవాసము వలన నగరము అభివృద్ధి చెందుటకు ఖాదియాన్‌లో ఏదేని కర్మాగారము లేకుండెను. ఖాదియాన్ అభివృద్ధి చెందుటకు ఎటువంటి ప్రభుత్వ శాఖ లేకుండెను. జిల్లా కేంద్రము కాదు, తహసీల్ కాదు, తుదకు రక్షకభట నిలయము (పోలీస్ స్టేషన్) కూడ లేకుండెను. ఇక్కడి జనాభా పెరుగుటకు ఖాదియాన్‌లో ఎలాంటి వ్యాపార ప్రదేశము లేకుండెను. ఈ భవిష్యవాణి చేయబడినప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుల సంఖ్య కొన్ని వందల కంటే ఎక్కువ లేకుండెను. తద్వారా వారిని ఆదేశించి ఇక్కడ నివసించుటకు తీసుకొచ్చి ఇక్కడి జనాభాను పెంచవచ్చునుటకు ఆస్కారము లేకుండెను. అప్పటి ఈ పరిస్థితిని దృష్టియందుంచుకొని ఈ భవిష్యవాణిని గమనించి, ఇంకా బియాస్ నది వరకు చేరకున్నను ఖాదియాన్‌ను చూడగా అల్లాహ్ అనుగ్రహముతో అభివృద్ధి చెందుచున్నదని, దీనిని ఒక సంకేతముగా నిర్ణయించును. కాని ఇందుకు వివేకము, న్యాయము కలిగి యుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ సత్యస్వప్నము చూచిరి. ఖాదియాన్ ఇంత కంటే అధిక అభివృద్ధి చెందదని దీని భావము కాదు. ఖాదియాన్ అభివృద్ధి చెందుచు బియాస్ నది ఖాదియాన్ మధ్యలో ప్రవహించు ఒక కాలువగా మారే అవకాశమున్నది. ఖాదియాన్ జానాభా బియాస్ నదిని దాటి హుశ్యార్ పూర్ జిల్లా వైపు కూడ పోవచ్చును.

ఖాదియాన్‌లో జమాఅత్ భవనములు పెరుగుచున్న కొద్ది కార్యాలయములే కాక ఉద్యోగుల నివాస గృహములు, మేడలు కూడ నిర్మితమగుచున్నవి. ఇతర భవనములు కూడ నిర్మితమగుచున్నవి. ఖాదియాన్ నివాసులకు కూడ తమ గృహములను మెరుగైన రీతిలో, విశాలముగా నిర్మించు అనుగ్రహము అల్లాహ్ కల్పించుచున్నాడు. ఇంకా భారత దేశములోని ధనిక అహ్మదీయులు కూడ తమ గృహములను నిర్మించుచున్నారు.

ఇటులనే ప్రపంచ కోణములలో నివసించుచున్న అహ్మదీయుల శ్రద్ధ కూడ ఇటువైపు గలదు. కాని ప్రాథమికంగా ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా సర్వ ప్రగతికి రహస్యము అల్లాహ్ గృహములను నింపియుంచుచు, వాటితో సంబంధము కటిగి యుండుటయే. ఎక్కడైనా ఎవరైనా అల్లాహ్‌ను వీడినచో అల్లాహ్ వారిని వీడును. ఇది కేవలము ఖాదియాన్‌కు సంబంధించిన విషయము కాదు. మొత్తం జమాఅత్ సమిష్టి ప్రగతికి కారణమగును. కనుక తమ మస్జిదులను చిన్నవిగా మార్చుకుంటూ పోగలరు. తద్వారా దైవానుగ్రహము, సహాయమును ఆశించుము.

ఖాదియాన్ ప్రగతి పట్లనే కాదు మొత్తం జమాఅత్ ప్రగతి గురించి అల్లాహ్ వాగ్దానము గలదు. ఒక సంకేతము పూర్తి అగుచున్నట్లు మనము చూడగా ఇతర సంకేతము కూడ పూర్తి అగునని మన నమ్మకము పెరుగును. కనుక తమ విశ్వాసమును దృఢపరచుకొనుము. అల్లాహ్‌తో బంధమును కలిగి యుండుము. తమ విశ్వాసముల దృఢత్వము కొరకు విలపించుచు దుఆలు కూడ చేయుము. సూర్యుడు ఉదయించును, తప్పక ఉదయించును. అల్లాహ్ సహాయము వచ్చును, తప్పక వచ్చును. ఇన్షాఅల్లాహ్.

ఇప్పుడు కొన్ని ఇతర సంఘటనలను కూడ ప్రస్తావింతును. సమాధిపై పుష్పముల చద్దర్లు కప్పడం లేదా పుష్పములు వేయడంలో అభ్యంతరమేమిటి ? చేయచ్చునా లేదా అని వఖ్ఫె నౌ తరగతిలో ఒక బాలిక ప్రశ్నించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధి నుండి శుభమునాశించుచు ప్రజలు మట్టి తీసుకొని పోవుదురను విషయము హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) నకు తెలిసినప్పుడు వారిట్లు సమాధానమిచ్చిరి. కొందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధిపై పుష్పములు వేయుదురు. ఇవన్ని వృధా కార్యములు. వీటితో ప్రయోజనము ఏమి లేదు. పైగా విశ్వాసము వృధా అగును. సమాధిపై పుష్పములు వేయడంతో మృతునికి లాభమేమిటి. దుఆలు లాభము చేకూర్చును, కనుక దుఆలు చేయవలెను. ప్రపంచములో ప్రజలు మృతి చెందగా సమాధి చేయబడి మట్టి అగుదురు. ఇది చట్టము. ఇటువంటి స్థితి యున్నప్పుడు బాహ్య పుష్పముల సుగంధము ఏ ప్రయోజనము కలిగించును. ఆత్మలు ఫలితము లేదా శిక్షకు అల్లాహ్ తఆలా ఆస్థానములో చేరినవి, చేరును. అల్లాహ్ వారిని కనికరించవలెనని ఆ ఆత్మ పుణ్యము కొరకు దుఆ చేయవలెను. ఎటువంటి అన్యారాధన కార్యము సమాధుల వద్ద చూయకూడదు. అల్లాహ్ కృపానుసారము అహ్మదీయులు చేయరు. కాని కొన్ని సార్లు ఇటువంటి కార్యములు సంభవించును. కొందరు పుష్పములు వేయుదురు. ఇవి నిరుపయోగమైన కార్యములు. మన సమాధుల వద్ద ఇలా జరగకూడదు.

మరో సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లు వివరించిరి. ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకము “ఇస్లాం తత్వజ్ఞానము” ను రచించే, దానిని వినిపించే గురించి గలదు. ఇది కూడ చాలా విచిత్రమైన సంఘటన. కొందరు చెడు స్వభావము కలిగిన వారి గురించి దీని ద్వారా తెలియును. తర్వాత చెడిపోరు, మొదటి నుండే చెడుగా యుందురు. ఇటువంటి వారి అంతమును అల్లాహ్ సక్రమంగా వుంచడు. వారిట్లనిరి. క్రీ.శ.1897లో లాహోర్‌లో మహా సభను ఏర్పాటు చేసినప్పుడు దీని కొరకు వ్యాసము రచించవలసిందిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను కూడ కోరనైనది. ఖ్వాజా గారే ఈ సందేశము తీసుకొని వచ్చిరి. ఆ రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి విరేచనాల బాధ యుండెను. అయినను వ్యాసము రచించడం మొదలు పెట్టి అల్లాహ్ కృపానుసారము ముగించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ వ్యాసమును ఖ్వాజా గారికిచ్చినప్పుడు వారు తీవ్ర నిరాశను వ్యక్తపరచిరి. ఈ

వ్యాసము గౌరవము పొందదు, అనవసరముగా అపహాస్యమునకు గురగునని అనిరి. వ్యాసము విజయము పొందునని అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు చెప్పెను. కనుక నిర్ణీత సమయము కంటే ముందే ఒక కరపత్రము ముద్రించి లాహౌర్‌లో అతికించి ప్రచారము చేయుట మంచిదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భావించిరి. దీనిని ముద్రించి మొత్తం లాహౌర్‌లో అతికించగలరని ఖ్వాజా గారికిచ్చిరి. ఖ్వాజా గారికి నచ్చజెప్పి చాలా సంతృప్తి కూడ కలిగించిరి. అయినను నవూజుబిల్లాహ్ ఈ వ్యాసము వృధా, పనికిమాలినదని వారు ముందే నిర్ణయించుకున్నందున తాను ముద్రించలేదు, ఇతరులను ముద్రించనవ్వలేదు. ఈ వ్యాసము వినిపించే రోజు రానే వచ్చినది. వ్యాసము వినిపించడం మొదలు పెట్టినప్పుడు ఇంకా కొన్ని నిమిషములు గడవకముందే ప్రజలు విగ్రహముల వలె మారిపోయిరి. మంత్రము చేయబడినట్లు అందరు మారిన విషయము మనందరికి తెలుసు. స్వపక్షము, వ్యతిరేక పక్షము వారందరు ఏకగ్రీవముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసము విజయము సాధించినదని అనిరి. అల్లాహ్ వాక్కు పూర్తి అయినది. కాని ఇంత గొప్ప భవిష్యవాణిని ఖ్వాజా గారి బలహీన విశ్వాసము గుప్తముగా యుంచినది.

అహ్మదీయులలో ఎటువంటి ధార్మిక పౌరుషం యుండవలెనో తెలుపుచు వారొక సంఘటన వివరించిరి. దూషించబడుచున్న ప్రాంతానికి పోవలసిన అవసరమేముంది. వారక్కడికి పోవడమే వారికి పౌరుషం లేదనుటకు నిదర్శనం. మీలో నిజమైన పౌరుషం యున్నచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం, మీ ఇమామ్ లేదా ఇతర సజ్జనులను దూషించుచున్న ప్రాంతానికి ఎందుకు వెళ్లెదరు. మీరక్కడికి పోవుటయే మీకు పౌరుషం లేదు లేదా అతి తక్కువ స్థాయి పౌరుషం యున్నదని తెలుపుచున్నది. నాకు గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హాయాంలో ఆర్యులు లాహౌర్‌లో ఒక సమావేశపము ఏర్పాటు చేసిరి. అక్కడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్యాసము వినిపించబడినది. అందులో అన్ని ప్రేమానురాగ విషయములుండెను. ఆ తర్వాత ఒక ఆర్యుడు వ్యాసము చదివెను. అందులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్రంగా దూషించబడెను. ఆర్యులు, క్రైస్తవులు చేయు అసభ్య ఆరోపణలు చేయబడెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్రముగా దూషించిరని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు తెలిసినప్పుడు వారు తీవ్ర అసంతృప్తికి గురైరి. మీరు వ్యతిరేకించుచు, నిరసన తెలుపుచు అక్కడి నుండి ఎందుకు లేచి రాలేదని హజ్రత్ ఖలీఫా అవ్వల్ (రజి) ను కోపగించిరి. మీరే విధముగను భరించకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదే పదే  అసంతృప్తిని వ్యక్తపరచుచుండిరి. కొంత సమయము తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం క్షమించిరి.

ఖుత్బా జుమా చివరలో హుజూరె అన్వర్ గా॥ హాజి మన్జూర్ అహ్మద్ దర్వేష్ ఖాదియాన్ గారి సత్ప్రస్తావన చేసిరి. వారు 85 సం॥ల వయసులో 1 మే 2015 తేదీన ఖాదియాన్‌లో మృతి చెందిరి. స్వర్గీయుని సద్గుణములను, సుదీర్ఘ సేవలను ప్రస్తావించిరి. వారి స్థాయి పెరగవలెనని, వారి సంతానము కూడ వారి అడుగుజాడలో నడుచు అనుగ్రహము పొందుగాక! (ఆమీన్) ✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**